# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 21-08-2016**

రియో ఒలింపిక్స్ – 2016 జిమ్నాస్టిక్ విభాగంలో నాలుగో స్థానం సాధించిన జిమ్నాస్ట్ దీపా కర్మాకర్ కు తెలంగాణ ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు రూ. 50 లక్షల ప్రోత్సాహక బహుమతిని ప్రకటించారు. 52 సంవత్సరాల తరువాత (1964 టోక్యో ఒలింపిక్స్ తరువాత) జిమ్నాస్టిక్ లో ఒలింపిక్స్ క్రీడలకు అర్హత పొందిన తొలి భారత జిమ్నాస్ట్ గా దీపా కర్మాకర్ రికార్డు సృష్టించారు. ఒలింపిక్స్ లో అమ్మాయిలు అద్భుత ప్రతిభా పాటవాలు ప్రదర్శించడం స్ఫూర్తిదాయకమన్నారు. అమ్మాయిలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, యావత్ దేశం అమ్మాయిలకు అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

**సిపిఆర్ఓ టు సిఎం**